క్లుప్తంగా

బంగారుకొండ కిట్ల పంపిణీ

చాగల్లు: పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న చిన్నారులకు పౌష్టికాహారం అందించి, వారిని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా చేయడం బంగారుకొండ పథకం లక్ష్యమని వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆత్కూరి దొరయ్య అన్నారు. మండలంలో బ్రాహ్మణగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల తల్లులకు మంగళవారం ఆయన బంగారుకొండ కిట్లు అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వాహనదారులకు రూ.27 వేల జరిమానా

దేవరపల్లి: గోపాలపురం ఎస్సై కె. రామకృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు మంగళవారం గోపాలపురంలో వాహన తనిఖీలు నిర్వహించారు. రికార్డులు సక్రమంగా లేని 55 వాహనాలపై కేసులు నమోదు చేశారు. వాటి యజమానుల వద్ద నుంచి రూ.27, 250 అపరాధ రుసుంగా వసూలు చేసినట్టు ఎస్సై రామకృష్ణ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

చాగల్లు: ఎదురెదురుగా మోటార్ సైకిళ్లు ఢీకొన్న ఘటనలో ఒక యువకుడు మృతి చెందగా, మరొక యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. చాగల్లు మండలం ఊనగట్ల గ్రామానికి చెందిన గూడూరు జయగణేష్ (18) బుల్లెట్ బైక్‌పై చాగల్లు నుంచి ఊనగట్ల వైపు వెళ్తున్నాడు. అదే గ్రామానికి చెందిన వావులపల్లి పోలరాజు చాగల్లు వైపు మోటార్ సైకిల్‌పై వస్తున్నాడు. రెండు మోటార్ సైకిళ్లూ ఎదురెదురుగా ఢీకొనడంతో ఇద్దరు యువకులూ తీవ్రంగా గాయపడ్డారు. ఆసుపత్రికి తరలిస్తూండగా, మార్గం మధ్యలో జయగణేష్ మృతి చెందాడు. కాలికి తీవ్ర గాయంతో పోలరాజు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. పోలరాజు కొవ్వూరులోని ఓ వైన్ షాపులో సేల్స్‌మన్‌గా పని చేస్తున్నాడు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సీహెచ్‌వీ రమేష్ తెలిపారు.

ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీరు

- హోం మంత్రి తానేటి వనిత
- జల్‌జీవన్ మిషన్ పనులకు తాళ్లపూడిలో శంకుస్థాపన

తాళ్లపూడి: కుళాయిల ద్వారా ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీటి జలాలు అందించే బృహత్తర కార్యక్రమం చేపట్టామని రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత అన్నారు. మండలంలోని 10 ఆవాస ప్రాంతాలకు ఇంటింటికీ కుళాయిలు, పైప్‌లైన్ నిర్మాణానికి మంగళవారం ఆమె తాళ్లపూడి గ్రామ సచివాలయం వద్ద శంకుస్థాపన చేశారు. మంత్రి వనిత కొబ్బరికాయ కొట్టి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జల్‌జీవన్ మిషన్ కింద రూ.197.88 లక్షల వ్యయంతో ఈ భారీ తాగునీటి సరఫరా పథకాన్ని చేపట్టామన్నారు. పనులు పూర్తయి ఈ పథకం అందుబాటులోకి వస్తే ఈ ప్రాంత వాసులకు తాగునీటి సమస్య అనేది ఉండదన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జొన్నకూటి పోశిరాజు, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ పోశిన శ్రీలేఖ, సర్పంచ్ నక్కా అనురాధ, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ ఎస్. అప్పారావు, ఏఈ షేక్ సూర్జాన్, ఏఎంసీ



జల్‌జీవన్ మిషన్ శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న హోం మంత్రి వనిత

చైర్మన్ వల్లభశెట్టి శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కాకర్ల వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు నక్కా చిట్టిబాబు, సిద్ధంశెట్టి కృష్ణ, కొమ్మిరెడ్డి పరశురామారావు, తోట రామకృష్ణ, గండి రాంబాబు, ఎల్లిన శివ, కుంటముక్కల కేశవనారాయణ, పోశిన శ్రీకృష్ణదేవరాయలు తదితరులు పాల్గొన్నారు.

మూడు కుటుంబాలకు మంత్రి వనిత పరామర్శ

చాగల్లు/తాళ్లపూడి: రెండు మండలాల్లోని మూడు కుటుంబాలను రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత మంగళవారం పరామర్శించారు. చాగల్లు శివారు మీనానగరానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు గంగవరపు రాజేంద్రప్రసాద్ కుమారుడు అజయ్‌కుమార్ ఇటీవల గోదావరిలో మునిగి మృతి చెందాడు. ఈ క్రమంలో



మీనానగరంలో అజయ్‌కుమార్ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న మంత్రి తానేటి వనిత

మంత్రి ఆ ఇంటికి వెళ్లి రాజేంద్రప్రసాద్‌ను ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అజయ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అలాగే అలాగే తాళ్లపూడికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు మైగాపుల ఆంజనేయులు తల్లి వీర్రాజు, ఆపార్టీ నాయకుడు శీర్ల బ్రహ్మానందం తల్లి సత్యవతి ఇటీవల మృతి చెందారు. ఇరువురి కుటుంబ సభ్యులను మంత్రి కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు.. వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమాల్లో రెండు మండలాల ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఉన్నారు.

అమ్మఒడి ఏర్పాట్ల పరిశీలన



దేవరపల్లి జెడ్పీ హైస్కూల్ వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న డీఈఓ అబ్రహం, అధికారులు

దేవరపల్లి: స్థానిక ఏఎస్సార్ జెడ్పీ హైస్కూల్ ఆవరణంలో బుధవారం ఉదయం నిర్వహించే జగనన్న అమ్మఒడి జిల్లాస్థాయి కార్యక్రమం ఏర్పాట్లను డీఈఓ ఎస్.అబ్రహం మంగళవారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 1516 పాఠశాలలకు చెందిన 1,55,768 మంది తల్లుల ఖాతాలకు నాల్గో విడత జగనన్న అమ్మఒడి సొమ్ములు జమ చేస్తారన్నారు. బుధవారం ఉదయం 10 గంటలకు మన్యం జిల్లాలోని కురుపాంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థుల తల్లుల ఖాతాలకు సొమ్ములు జమ చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తారన్నారు. అనంతరం దేవరపల్లిలో నిర్వహించే కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత, ఎంపీ మార్గాని భరత్‌రామ్, కలెక్టర్ కె. మాధవీలత, గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, జెడ్పీ చైర్మన్ గంటా పద్మ చేతుల మీదుగా జిల్లాలోని విద్యార్థుల తల్లులకు నమూనా చెక్కు అందజేస్తారని వివరించారు. డీఈవో వెంట స్థానిక ఎంపీపీ కేవీకే దుర్గారావు, దేవరపల్లి, గోపాలపురం ఎంఈఓలు తిరుమలదాస్, పి. శ్రీనివాసరావు ఉన్నారు.

అభివృద్ధి పనులకు కౌన్సిల్ పచ్చజెండా

- నందమూరు రోడ్డులో అవుట్‌ఫాల్ డ్రెయిన్‌కు టెండర్ ఖరారు
- ఆర్థిక సంఘం నిధులతో సీసీ రోడ్ల నిర్మాణం
- కొవ్వూరు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

కొవ్వూరు: పట్టణంలోని నందమూరు రోడ్డులో అవుట్ ఫాల్ డ్రెయిన్ నిర్మాణానికి టెండరు ఖరారుకు కొవ్వూరు మున్సిపల్ కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ఇప్పటికే ఈ టెండర్లు మూడుసార్లు వాయిదా పడగా నాలుగోసారి ఖరారయ్యాయి. స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ నిధులు రూ.2 కోట్ల వ్యయంతో ఈ అవుట్‌ఫాల్ డ్రెయిన్ నిర్మిస్తారు. మునిసిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం మంగళవారం చైర్ పర్సన్ బావన రత్నకుమారి అధ్యక్షతన జరిగింది.15వ ఆర్థిక సంఘం నిధులు రూ.35 లక్షలతో మునిసిపాలిటీకి జేసీబీ కొనుగోలుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. 11వ వార్డులో సీసీ డ్రెయిన్ నిర్మాణానికి రూ.3.66 లక్షలు, 12వ వార్డులో సీసీ డ్రెయిన్‌కు రూ.3.92 లక్షలు, 8వ వార్డులో సిమెంటు డ్రెయిన్ నిర్మాణానికి రూ.3.50





కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న చైర్ పర్సన్ రత్నకుమారి, హాజరైన సభ్యులు

లక్షలు 15వ ఆర్థిక సంఘం నిధులు కేటాయిస్తూ కౌన్సిల్ తీర్మానం చేసింది. అలాగే 20వ వార్డులో సీసీ రోడ్డుకు రూ.11 లక్షలు కేటాయించారు. ఏదైనా గ్రాంటు లేదంటే మునిసిపల్ సాధారణ నిధులు నుంచి ఈ పని చేపట్టాలని తీర్మానించారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్ నిధులు రూ.90 వేలను 9వ వార్డులో బోరు, చేతిపంపు ఏర్పాటుకు కేటాయించారు.

వ్యర్థాల సేకరణ సక్రమంగా లేదు

పట్టణంలో పారిశుధ్యం అధ్వానంగా తయారైందని, ఇంటింటా చెత్త సేకరణ సక్రమంగా నిర్వహించడం లేదంటూ టీడీపీ సభ్యుడు సూరపనేని చిన్ని ఆరోపించారు. కమిషనర్ బి.శ్రీకాంత్ వివరణ ఇస్తూ పది రోజులుగా 10 నుంచి 15 మంది పారిశుధ్య కార్మికుల హాజరు తగ్గినందున కొంత ఇబ్బంది ఎదురైందన్నారు. ప్రస్తుతం పట్టణంలో పరిస్థితి మెరుగ్గా ఉందని స్పష్టం చేశారు. వైస్ చైర్ పర్సన్‌లు మన్నె పద్మ, గంగ్రోతు అంజనీదేవి, కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మూడంశాల రద్దు.. మరొకటి వాయిదా

పట్టణంలో యువత అభివృద్ధి, పర్యాటక, సాంస్కృతిక శాఖ కేంద్రానికి పదిహేను సెంట్లు స్థలం, ఎస్‌ఈబీ స్టేషన్ నిర్మాణానికి, ఏపీఎస్‌ఎఫ్‌ఎల్ డివిజన్ కార్యాలయం నిర్మాణానికి స్థలాల కేటాయింపు బాపతు అజెండాలోని మూడు అంశాలను సమావేశం రద్దు చేసింది. వాటిని రద్దు చేయాలని మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ సూచించారు. పట్టణంలో ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలోని పోస్టుమార్టం గది తరలింపు కోసం ఐదు సెంట్ల భూమి కేటాయింపు అంశాన్ని కౌన్సిల్ వాయిదా వేసింది. సుదీర్ఘంగా చర్చించాక దీనిపై తగిన నిర్ణయం తీసుకుందామని చైర్‌పర్సన్ బావన రత్నకుమారి సభ్యులకు సూచించారు.

ఆసుపత్రికి వెళ్లి 'అమ్మఒడి' బయోమెట్రిక్

కొవ్వూరు: పథకాల డోర్ డెలివరీ అనే మాటలను వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అక్షరాలా అమలు చేస్తోంది. అందుకు ఇదొక తాజా ఉదాహరణ. కొవ్వూరు పట్టణానికి చెందిన రాజులపాటి వెంకటకృష్ణ సతీష్ అనే విద్యార్థి అమ్మ ఒడి పథకానికి అర్హుడు. ఈ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 28న విద్యార్థుల తల్లుల ఖాతాల్లో సొమ్ములు జమ చేయనున్న విషయం తెలిసిందే. విద్యార్థి తల్లి ఖాతాలోకి సొమ్ములు జమ చేయాలంటే ఆమె బయోమెట్రిక్ తప్పనిసరి. అయితే రాజులపాటి వెంకటకృష్ణ సతీష్ తల్లి అయిన దుర్గ అనారోగ్యంతో బాధపడుతూ ప్రస్తుతం తాళ్లపూడిలోని సాయిస్ఫూర్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఈ నేపథ్యంలో ఆ కుటుంబం నివాసం ఉండే కొవ్వూరులోని అచ్చాయమ్మ కాలనీకి చెందిన వలంటీర్ ఎస్.దుర్గాప్రసాద్ మంగళవారం తాళ్లపూడి వెళ్లి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దుర్గ నుంచి బయోమెట్రిక్ విధానంలో వేలి ముద్రలు తీసుకున్నారు. బుధవారం ఆమె బ్యాంక్ ఖాతాల్లో అమ్మ ఒడి సొమ్ము జమ కానుంది.



ఆసుపత్రిలో దుర్గ వేలి ముద్రలు సేకరిస్తున వలంటీర్ దుర్గా ప్రసాద్

కొవ్వూరు చేరిన జిల్లా పోరుబాట యాత్ర

కొవ్వూరు: అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ చేపట్టిన జిల్లా పోరుబాట యాత్ర మంగళవారం కొవ్వూరు చేరుకుంది. జిల్లా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సీహెచ్ మాణిక్యాంబ, కె.బేబీరాణి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కన్నా అదనంగా వేతనాలు ఇస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు రిటైరైన అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లకు గ్రాట్యుటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. వేతనంతో కూడిన మెడికల్ లీవ్‌లు ఇవ్వాలని, సర్వీసులో ఉండి చనిపోయిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.సుందరబాబు, కొవ్వూరు ప్రాజెక్ట్ సంఘం అధ్యక్షురాలు సీహెచ్ పుష్ప, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాజులోవ, బి.మార్తమ్మ, పి.సుజాత, ఎం.మార్తమ్మ, సీహెచ్ అన్నపూర్ణ నాయకత్వం వహించారు.

పాలనలో నూతన ఒరవడి జగనన్న సురక్ష

- గోపాలపురం ఎమ్మెల్యే తలారి
- నందడిగా పలు ప్రాంతాల్లో సర్వే

నల్లజర్ల: జగనన్న సురక్ష కార్యక్రమం పాలనలో నూతన ఒరవడి అని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. మండలంలోని ప్రకాశరావుపాలెంలో ఎంపీడీఓ ఎస్.రాజశేఖర్ బృందం మంగళవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ వలంటీర్లు తమకు కేటాయించిన 50 ఇళ్లను సందర్శించి వారికి అవసరమైన ధ్రువపత్రాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలారి మాట్లాడుతూ గ్రామ సచివాలయాల్లో గరిష్టంగా ప్రజలకు 320 సేవలు అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. వాటిలో ముఖ్యమైన 11 అంశాలను ప్రత్యేక సేవలుగా అందుబాటులోకి తీసుకువచ్చేందుకే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు. వైస్ ఎంపీపీ అచ్యుత శివాజీ, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ముత్తిన నాని, నల్లజర్ల, పోతవరం సొసైటీల అధ్యక్షులు కారుమంచి రమేష్, పెద్యాల హరేరామకృష్ణ, మండల స్థాయి అధికారులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొన్నారు.

కె.సావరంలో ఎంపీడీవో పరిశీలన

ఉండ్రాజవరం: ప్రభుత్వ సేవలను సంతృప్తి స్థాయిలో ప్రతి కుటుంబానికి అందించడం జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఎంపీడీవో గాదిరాజు రామకృష్ణంరాజు అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా కె.సావరం గ్రామంలో మంగళవారం సచివాలయ సిబ్బంది, వలంటీర్లు ఇంటింటి సర్వే నిర్వహించారు. అర్హులై ఉండి ప్రభుత్వ పథకాలు అందని వారి, జనన, మరణ, కుల, ఆదాయ వంటి ధ్రువీకరణ పత్రాలు కావాల్సిన వారి వివరాలు సేకరించారు.



ప్రకాశరావుపాలెంలో ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు



కె.సావరంలో ఇంటింటి సర్వేను పరిశీలిస్తున్న ఉండ్రాజవరం ఎంపీడీవో రామకృష్ణంరాజు



నిడదవోలు 26వ వార్డులో ఇంటింటి సర్వే చేస్తున్న చాన్‌బాషా, వలంటీర్లు

ఈ కార్యక్రమాన్ని ఎంపీడీవో రామకృష్ణంరాజు పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ నార్ని రామకృష్ణ, డిప్యూటీ తహసీల్దార్ కరుటూరి పద్మావతి, ఈఓపీఆర్డీ రాంప్రసాద్, హౌసింగ్ ఏఈ విక్టర్‌బాబు, పంచాయతీ కార్యదర్శి హసన్ జానీ తదితరులు పాల్గొన్నారు.


నిడదవోలు రూరల్: జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా మండలంలోని తిమ్మరాజుపాలెం, పెండ్యాల గ్రామాల్లో మంగళవారం సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గృహ సారథులు ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు అయినీడి పల్లారావు కూడా పాల్గొన్నారు. తహసీల్దార్ ఎం.గంగరాజు, సర్పంచులు ముప్పిడి చంద్రశేఖర్, కారింకి అన్నవరం, ఎంపీటీసీ సభ్యుడు పడాల రంగారావు, సొసైటీ అధ్యక్షుడు యాళ్ల రామారావు, పంచాయతీ కార్యదర్శి కేవీ సుబ్బన్న, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, వైఎస్సార్ సీపీ శ్రేణులు పాల్గొన్నారు.

నిడదవోలులో..

నిడదవోలు: జగనన్న సురక్ష కార్యక్రమంపై పట్టణంలోని 13 వార్డు సచివాలయాల పరిధిలో ఇంటింటి సర్వే ముమ్మరంగా సాగుతోంది. జేసీఎస్ పట్టణ కన్వీనర్ ఎస్‌కే చాన్‌బాషా ఆధ్వర్యంలో మంగలశారం 26 వ వార్డులో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికీ తిరుగుతూ ప్రజా సమస్యలు తెలుసుకుంటున్నామన్నారు. వాటితో పాటు ప్రజలకు అందాల్సిన పథకాలు, వివిధ రకాల సర్టిఫికెట్ల జారీ చేయడానికి వలంటీర్ల యాప్‌లో ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ తోటేటి ఝాన్సీ, వార్డు ఇన్‌ఛార్జి తోలేటి కోట సత్యనారాయణ, సచివాలయ ఉద్యోగులు, మున్సిపల్ సిబ్బంది, గృహ సారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.


డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

కొవ్వూరు: నటరాజ్ డ్యాన్స్ అకాడమీ 20వ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక ఎన్టీఆర్ క్రీడా ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని మునిసిపల్ చైర్‌పర్సన్ బావన రత్నకుమారి ప్రారంభించారు. ఉభయ గోదావరి జిల్లా డ్యాన్సర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, రాజమహేంద్రవరానికి చెందిన డెల్టా ఆసుపత్రి ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించారు. షుగర్, బీపీ, ఈసీజీ, జనరల్ వైద్య సేవలు అందించారు. కౌన్సిలర్లు దేవగుప్తాపు చాందిని, వెంకటలక్ష్మి, వైఎస్సార్ సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు ఏలూరి విజయలక్ష్మి, కో-ఆప్షన్ మెంబర్ ఎండీ ఆలీ, డెల్టా ఆసుపత్రి వైద్యులు మనోహర్, ప్రశాంతితో పాటు గెల్లా కేశవ, డ్యాన్స్ అసోసియేషన్ నాయకులు గబ్బర్ మాస్టర్, ఎంఎస్‌డీ శ్రీనివాస్, కె.శ్రీను,ఎం.మహేష్, ఎం చిన్న, డి.మహేష్ పాల్గొన్నారు.




30న లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణం


కొవ్వూరు: లయన్స్ క్లబ్ కొవ్వూరు శాఖ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవాన్ని ఈ నెల 30వ తేదీ ఉదయం 9 గంటలకు దొమ్మేరు శివార్లలోని ఇంద్రప్రస్థానం జీఎల్ కమ్యూనిటీ హాల్లో నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి పూర్వపు జిల్లా గవర్నర్ లయన్ కొత్తపల్లి రవికుమార్ హాజరవుతారని క్లబ్ నూతన అధ్యక్షుడు కలగర వెంకట్రావు మంగళవారం తెలిపారు. క్లబ్ నూతన కార్యదర్శిగా పెనుమాక జయరాజు, కోశాధికారిగా ఉప్పలూరి రామకృష్ణ ప్రమాణ స్వీకారం చేస్తారన్నారు.



కలగర వెంకట్రావు (క్లబ్ నూతన అధ్యక్షుడు)



పెనుమాక జయరాజు (కార్యదర్శి)



ఉప్పలూరి రామకృష్ణ (కోశాధికారి)

పాఠశాలల్లో పేరెంట్స్ కమిటీ సమావేశాలు

ఉండ్రాజవరం: మండలంలో మోర్త, వేలివెన్ను, సత్యవాడ ఉన్నత పాఠశాలలతో పాటు పలు ప్రాథమిక పాఠశాలల్లో మంగళవారం తల్లిదండ్రుల కమిటీ సమావేశాలు నిర్వహించారు. పాఠశాలల బలోపేతానికి, అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలను మోర్త సర్పంచ్ చిటికెన సుజిని, సత్యవాడ సర్పంచ్ ఇందుకూరి దేవీ భార్గవి ఈసమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. హెచ్‌ఎంలు శ్రీనివాసు, సూర్యకాంతం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వం అభివృద్ధి చేసిందన్నారు. అనంతరం జగనన్న ఆణిముత్యాలు సందర్భంగా సీఎం జగన్ చేసిన ప్రసంగాన్ని విద్యార్థుల తల్లిదండ్రులకు వినిపించారు.

టీడీపీ బస్‌యాత్ర పొగడ్తలకే పరిమితం

పెరవలి: 'భవిష్యత్తుకు గ్యారంటీ' పేరుతో తెలుగుదేశం పార్టీ చేపట్టిన బస్‌యాత్ర మంగళవారం మండలంలో సాగింది. నల్లాకులవారిపాలెం నుంచి ప్రారంభించిన బస్‌యాత్ర ముక్కామల, ఖండవల్లి, అన్నవరప్పాడు గ్రామాల మీదుగా పెరవలి చేరుకుంది. సభల్లో నాయకులు ప్రసంగాలు కేవలం మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావును పొగిడేందుకే పరిమితం అయ్యాయి. ప్రజల కోసం తాము ఏం చేస్తామన్న ప్రస్తావన ఎక్కడా లేదు. మాజీ మంత్రులు జవహర్, పితాని సత్యనారాయణ, గొల్లపల్లి సూర్యారావుల ప్రసంగాల్లో వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలి, జగన్‌ను సాగనంపాలి అనే రెండు మాటలే ఉన్నాయి. తోట సీతారామలక్ష్మి, నిమ్మల రామానాయుడు, గన్ని ఆంజనేయులు, మద్దిపాటి వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి దృష్టికి ఆర్ అండ్ బీ రోడ్డు దుస్థితి

తాళ్లపూడి: గోతులు పడి అధ్వానంగా తయారైన తాళ్లపూడిలోని ఆర్ అండ్ బీ రోడ్డుకు మరమ్మతులు చేయించాలని ఆ గ్రామానికి చెందిన పలువురు హోం మంత్రి తానేటి వనితను కోరారు. మంగళవారం తాళ్లపూడి వచ్చిన మంత్రిని వారు కలిసి ఈ సమస్యపై వినతిపత్రం అందజేశారు. వర్షం కురిసినపుడల్లా బజార్ సెంటర్‌లో, వేగేశ్వరపురం, ప్రక్కిలంకల వద్ద రోడ్డుపై నీరు నిలిచిపోతోందని వివరించారు. ఈ రోడ్డు సమస్య తనకు తెలుసునని, తప్పకుండా పరిష్కరిస్తానని మంత్రి వారికి హామీ ఇచ్చారు.

విద్యుత్తు శాఖలో భద్రతపై అవగాహన

నిడదవోలు రూరల్: విద్యుత్తు శాఖలోని క్షేత్ర స్థాయి సిబ్బంది భద్రతా ప్రమాణాలు పాటించడం ద్వారా విద్యుత్తు ప్రమాదాలను నివారించవచ్చని ట్రాన్స్‌కో రూరల్ ఏఈ ఎస్.సత్యనారాయణ అన్నారు. విద్యుత్తు భద్రతా వారోత్సవాల్లో భాగంగా మండలంలోని కాటకోటేశ్వరం సబ్‌స్టేషన్ వద్ద మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ విధి నిర్వహణలో ట్రాన్స్‌కో సిబ్బంది బాధ్యతాయుతంగా ప్రవర్తించాలన్నారు. లైన్ క్లియర్ తీసుకునే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎల్‌ఐలు, లైన్‌మన్‌లు పాల్గొన్నారు.